


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 32 బుధవారం అక్టోబర్ 07, 2026 పేజీలు: 08 వెల: రూ.4.00


# పేషంట్లపై దురుసు ప్రవర్తన..!







## హనుమకొండ శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్‌లో ఇదేం తీరు?

## జిల్లా వైద్యాధికారి ఆదేశాలను సైతం లెక్కచేయరా?

## పేషంట్లతో సిబ్బంది వ్యవహారంపై ఆరోపణలు

## పార్కింగ్ సదుపాయం ఎక్కడ? పార్కింగ్ ఉన్నా.. అక్కడ ఏం చేస్తున్నారు?

## అధికారుల తనిఖీలు ఎక్కడ?నిబంధనలు అమలవుతున్నాయా.. లేదా?

**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 07**

హనుమకొండలోని శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్‌కు వైద్యం కోసం వచ్చే పేషంట్లు, వారి బంధువులతో సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చే పేషంట్లతో మర్యాదగా వ్యవహరించాల్సిన సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.మరోవైపు జిల్లా వైద్యాధికారి ఆదేశాలను సైతం హాస్పటల్ యాజమాన్యం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. అధికారులు ఆదేశాలు జారీ చేసినా వాటి అమలు విషయంలో నిర్లక్ష్యం ఎందుకనే సందేహాలు తలెత్తుతున్నాయి.

### పేషంట్లకు మర్యాద లేదా?

ఆసుపత్రికి వచ్చే పేషంట్లు ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారితో సిబ్బంది సహనంతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. అయితే హనుమకొండలోని శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్‌లో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పార్కింగ్ అసలు ఎక్కడ?

హాస్పటల్‌కు వచ్చే పేషంట్లు, వారి బంధువుల వాహనాల కోసం పార్కింగ్ సదుపాయం ఉందా? ఉంటే అది ఎక్కడ ఉంది? పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని నిబంధనల ప్రకారం వినియోగిస్తున్నారా?






మిగతా 2 లో


# అనుమతులు లేకుంటే స్కూల్ సీజ్

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల అనుమతుల వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ సీరియస్‌గా స్పందించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మా దునియా ప్రతినిధి తెలిపారు. అవసరమైన అనుమతులు లేకుండా తరగతులు, పరీక్షలు నిర్వహిస్తే పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సీజ్ చేసే పరిస్థితి వస్తుందని స్పష్టం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే పాఠశాల అనుమతుల అంశంపై విద్యాశాఖ నుంచి ఆదేశాలు, నోటీసులు జారీ అయిన నేపథ్యంలో తాజాగా మరోసారి కఠినంగా వ్యవహరించినట్లు సమాచారం. దసరా సెలవులు ముగిసేలోగా అవసరమైన అనుమతులు పొందాలని పాఠశాల యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనుమతుల ప్రక్రియపర్మిషన్ ప్రాసెస్ ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

### అనుమతులు లేకుంటే చర్యలు

అనుమతులు లేకుండా విద్యార్థులకు తరగతులు నిర్వహించడం, పరీక్షలు చేపట్టడం వంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని విద్యాశాఖ అధికారులు హెచ్చరించినట్లు తెలిసింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే పాఠశాలపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైన అనుమతులు లేకుండా తరగతులు, పరీక్షలు నిర్వహిస్తే పాఠశాలను సీజ్ చేసే అవకాశం కూడా ఉందని హెచ్చరించినట్లు సమాచారం. పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ ఆదేశాలను పాటించాల్సిందేనని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యా భవిష్యత్తుకుఎడ్యుకేషన్ ఫ్యూచర్ ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం పాఠశాల నిర్వహణ కొనసాగించాలని సూచించినట్లు తెలుస్తోంది.

### తల్లిదండ్రుల్లో ఆందోళన

విద్యాశాఖ నుంచి వచ్చిన ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. పాఠశాల నిర్వహణకు సంబంధించిన అన్ని నిబంధనలు పాటిస్తూ అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే తరగతులు, పరీక్షలు నిర్వహించాలని సూచించినట్లు తెలుస్తోంది. నోటీసులు జారీ చేసినప్పటికీ నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే తదుపరి చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

మన దునియా ఎఫెక్ట్

చూస్తాం... రాస్తాం... మార్పు తీసుకొస్తాం



మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం



# పేషంట్లపై దురుసు ప్రవర్తన..!

మొదటిపేజీ తరువాయి








### పార్కింగ్ ఉన్నా.. అక్కడ ఏం చేస్తున్నారు?

పార్కింగ్ స్థలం ఉన్నట్లయితే దాన్ని పేషంట్ల వాహనాల కోసం వినియోగిస్తున్నారా? లేక ఇతర కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారా? అనే అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. పార్కింగ్ విషయంలో వాస్తవ పరిస్థితి ఏంటో హాస్పటల్ యాజమాన్యం స్పష్టం చేయాల్సి ఉంది.

### జిల్లా వైద్యాధికారి ఆదేశాలకు విలువ లేదా?

జిల్లా వైద్యాధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు కాకపోతే సంబంధిత అధికారుల ఆదేశాలకు విలువ ఏమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆదేశాల అమలును అధికారులు స్వయంగా పరిశీలించారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల తనిఖీలు ఎక్కడ?

పేషంట్లతో సిబ్బంది ప్రవర్తన, పార్కింగ్ సదుపాయం, ఆసుపత్రిలో నిబంధనల అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమగ్ర తనిఖీ నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆరోపణల్లో వాస్తవం ఎంత? అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది.

### ఉన్నతాధికారులు స్పందించేనా?

హనుమకొండలోని శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్‌పై వస్తున్న ఆరోపణలపై సంబంధిత వైద్యాధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పేషంట్ల బంధువులు కోరుతున్నారు. పేషంట్లపై సిబ్బంది దురుసు ప్రవర్తన నిజమేనా? జిల్లా వైద్యాధికారి ఆదేశాలు ఎందుకు అమలు కావడం లేదు? పార్కింగ్ సదుపాయం ఎక్కడ? పార్కింగ్ స్థలంలో ఏం జరుగుతోంది? దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

# ఒడ్డెరాజుల శిల్పకళా నైపుణ్యం ‘సూర్య దేవాలయం’

### స్యూర్య దేవాలయం ‘ఒడ్డెరాజుల’ కళలు

అరసవిల్లి హిందూ పురాణాల ప్రకారం సూర్యుడు,చంద్రుడు, కుజుడు,బుధుడు,బృహస్పతి,శుక్రుడు,శని,రాహువు మరియు కేతువు అనే తొమ్మిది గ్రహాలు మానవ జీవితంలో సుఖ దుఃఖాలు,లాభ నష్టములు కలుగజేయు కారకాలు కలిసినవి నవ గ్రహములు.గ్రహములకు రాజు సూర్యుడు.రోజువారీ కార్యకలాపాలలో సూర్య చంద్రులు ప్రత్యక్షముగా కనిపించు దైవములు. కనిపించే దైవమైన సూర్యుడు విశ్వంలో ప్రతిరోజూ ఉదయము నుండి సాయంత్రం వరకు పగటిపూట కనిపించి ప్రపంచం అంతటినీ భౌతికంగా చూస్తాడు మరియు అన్నివిషయాలను అర్థం చేసుకుంటాడు.మొత్తం విశ్వానికి కాంతి మరియు శక్తిని ప్రసాదిస్తాడు.ఆ విధంగా సూర్యుడు ప్రపంచంలోని వస్తువులకు బలాన్నిఇచ్చే ప్రధానదైవం.సూర్యుని కిరణాలద్వారా మానవులు శరీరానికి అవసరమైన విటమిన్‌లను పొందుతారని సైన్స్ వివరిస్తుంది.సూర్యుడు ఆవిధంగా భౌతికంగాను మరియు ప్రజలజీవితంలో వారి గ్రహకదలికలలో కూడా కీలకపాత్ర పోషిస్తాడు.

### ఒడ్డెరాజుల అద్భుత సృష్టి సూర్యదేవాలయం

భారతదేశంలోని దక్షిణభాగంలో ప్రసిద్ధిచెందిన రెండు ప్రసిద్ధ మరియు పురాతనమైన సూర్య దేవాలయాలు ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్కలో ఒక ఆలయం.రెండవది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అరసవిల్లిలో ఉంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం పట్టణం నుండి ఒక కి.మీ దూరంలోఉన్న అరసవల్లి గ్రామంలో సూర్య దేవాలయం ఉన్నది.ఈ ఆలయం పద్నాలుగు వందల సంవత్సరాలక్రితం కళింగరాజు దేవేంద్రవర్మ పాలనలో నిర్మించబడింది. ఆవాలయం శతాబ్దాలుగా నిర్జనమై మరల రెండువందల సంవత్సరాలక్రితం పునర్నిర్మించబడింది.అప్పటి నుండి ఈ ఆలయం అత్యంత ప్రసిద్ధిచెంది పర్యాటక కేంద్రంగా మారింది.కళింగరాజులు ఆలయంలో ప్రతిరోజూ దీపారాధనకు వేద విద్యను బోధించడానికి వేదపాఠశాల ఏర్పాటు చేయడంతోపాటు పూజలకోసం ఆలయానికి భూములను దానంచేసినట్లు శాసనాల ద్వారా తెలుస్తూంది.

### పురాణాల ప్రకారం గాథలు

పురాణాల ప్రకారం సూర్యుడు కశ్యపవంశం లేదా గోత్రానికి చెందినవాడు అని నమ్ముతారు.కశ్యపమహర్షి మానవాళిక్షేమాన్ని కోరి సూర్యుడిని అరసవిల్లిలో స్థాపించాడని పద్మపురాణం వివరిస్తుంది.ఈ ఆలయాన్ని దేవతలశిల్పి విశ్వకర్మ రూపొందించాడని దేవతల రాజు ఇంద్రుడు నిర్మించాడని స్థలపురాణం చెపుతూంది.ద్వాపర యుగంలో శ్రీకృష్ణుని సోదరుడు బలరాముడు దేశంలోని ఇతర దేవాలయాలతోపాటు శ్రీకాకుళంలో శివరూపమైన శ్రీఉమా రుద్రకోటేశ్వర స్వామిని ప్రతిష్టించాడని నమ్ముతారు. ఈఆలయంలో రాత్రి సమయంలో శివరూపమైన శ్రీరుద్ర కోటేశ్వరస్వామిని దర్శించు కోవడానికి ఇంద్రుడు స్వర్గంనుండి వచ్చాడు. ఆసమయంలో శివుడు పార్వతీదేవితో ఏకాంతంలో ఉన్నాడు.ద్వారపాలకుడైన నంది ఇంద్రుని ప్రవేశాన్ని అడ్డుకున్నాడు.అప్పుడు ఇంద్రుడు బలవంతంగా లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నించగా నంది ఇంద్రుణ్ణి ఎత్తి బయటకు విసిరేశాడు. ఇంద్రుడు అచేతనంగా ఆలయానికి తూర్పు వైపు దూరంగా పడిపోయాడు.

బాధాకరమైన స్థితిలో ఇంద్రుడు స్పృహతప్పి పడిపోయాడు.కలలో సూర్యుని దర్శనం పొంది స్పృహ పొందాడు.బాధల ఉపశమనం కోసం ఇంద్రుడు సూర్యుడిని ప్రార్థించాడని నమ్ముతారు.సూర్యుడు శక్తివంతమైన కిరణాలతో ఇంద్రుడిని తాకగా ఇంద్రుడు తనబలాన్ని తిరిగిపొంది తన బాధల నుండి విముక్తిపొందాడు.ఇంద్రుడు సూర్యుడిని శాశ్వతంగా అక్కడే నివసించమని అభ్యర్థించాడు. సూర్యుడు అతని కోరికను అంగీకరించి అక్కడ నుండి అదృశ్యమయ్యాడు. ఆ ప్రదేశంలో ఇంద్రుడు తన ఆయుధమైన వజ్రాయుధంతో భూమిని మూడుసార్లు త్రవ్వగా భార్యలు ఉష,ఛాయ మరియు పద్మినితో సూర్యుని విగ్రహం ద్వారపాలకులైన మత్తర మరియు పింగళ విగ్రహాలతోపాటు ‘ఛత్రములు’ అనగా గొడుగులు ధరించిన భంగిమలో సనక,సనందన ఋషుల విగ్రహాలు కనుగొన్నాడు.ఇంద్రుడు సూర్యునికి ముగ్గురు భార్యలైన ఉష,ఛాయ మరియు పద్మినితోకలిపి అందమైన ఆలయం నిర్మించాడు.ఇంద్రుడు నేలపై పడిన ప్రదేశంలో సూర్యునివిగ్రహాన్ని స్థాపించాడని మరియు ప్రస్తుతం సూర్యనారాయణ స్వామిగా పిలువబడుచున్న విగ్రహాన్ని ఇంద్రుడు ప్రతిష్టించాడని నమ్ముతారు. ఇంద్రుడు ఒక కోనేరును తవ్వాడు.ఆ కోనేటిని ఇంద్ర పుష్కరిణి అని అంటారు. పుష్కరిణిలో స్నానంచేసి సూర్యభగవానుని ఆరాధించితే సూర్యభగవానునిచే ఆశీర్వదించబడతామని భక్తులు భావిస్తారు.భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలు చేసి ఆలయం వైపు మళ్లుతారు.భక్తులకు సూర్యభగవానుడి విగ్రహం చాలావైభవంగా మరియు బంగారు రంగు అంగవస్త్రంతో కనిపిస్తుంది.సూర్యునివిగ్రహం అభయముద్రలో అరుదైన వజ్రాలు పొదిగిన కిరీటం మరియు చెవిరింగులుకలిగి దయతో నిండిన విశాలమైన కళ్లతో మనోహరమైన ముఖంతో కనిపిస్తుంది.






### విభిన్న మతాల కలయిక...

ఈ ఆలయం దేవుడిపై నమ్మకం కలిగిన విభిన్న సంస్కృతులు మరియు మతాల ప్రజలను ఆకర్షిస్తుంది.ఆలయంలో ప్రతిష్టించబడిన పంచాయతన విగ్రహాలు ఆదిత్య,అంబిక,విష్ణు,గణేశ మరియు మహేశ్వరులు అందరి విశ్వాసాలను సూచిస్తాయి మరియు శివుడు మరియు విష్ణువు మధ్య ఎటువంటి భేదంలేదని తెలుపుతాయి.భక్తులు సూర్యుడిని బ్రహ్మ,విష్ణు మరియు ఈశ్వరుని అవతారంగా పూజిస్తారు.ఆలయ నిర్మాణంలో అత్యంత విశిష్టత రథసప్తమినాడు ఉంటుంది. సూర్యకిరణాలు నేరుగా దేవునిపై పడతాయి.

సంవత్సరంలో రెండుసార్లు ఉత్తరాయణంలో మార్చి 9 మరియు 11 తేదీలలో మరియు “దక్షణాయణం” లో అక్టోబర్ 1 మరియు 31 తేదీలలో తెల్లవారు ఝామున దేవాలయం ఐదుద్వారాలు మూసి ఉన్న సమయంలో కూడా సూర్యకిరణాలు దైవం పాదాలను తాకుతాయి.

ఆలయంలో ఐదు అడుగుల ఎత్తుగల సూర్యుని విగ్రహం చుట్టూ తామర పువ్వులు పట్టుకుని అతని భార్యలు పద్మ,ఛాయాదేవి మరియు ఉషలతో నల్లని గ్రానైట్ రాయిపై చెక్కబడి ఉంటుంది. సూర్యుడు అనురుడు అనుసారధి నడుపు ఏడు గుర్రాలు కలరథాన్ని అధిరోహించి కనిపిస్తాడు.ప్రజలు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడానికి శక్తివంతమైన ‘సూర్య నమస్కారాన్ని’ జపిస్తారు. ఆధ్యాత్మికసూత్రం అయినస్తోత్రం ఎల్లప్పుడూ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సూర్యభగవానుని ఆరాధించడానికి ఆదివారం అత్యంత పవిత్రమైనరోజుగా పరిగణించ బడుతుంది. సూర్యుని ఆరాధన ప్రపంచంలోని అన్నికోరికలను నెరవేరుస్తుంది.ఈ ఆలయంలో పూజలు చేయడంవల్ల చర్మవ్యాధులు,అంధత్వం, అంధత్వం వంటి చెడుఅంశాలు నయమవుతాయని నమ్ముతారు.పూజ్యనీయమైన సూర్యదేవాలయంలో భక్తులు కల్యాణోత్సవం,క్షీరాబ్ది ద్వాదశి, తెప్పతిరునాళ్లు,కామదహనోత్సవం,మరియు డోలోత్సవంలతోపాటు తెలుగు ‘మాఘ’ మాసంలో రథసప్తమిని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు.ఆలయం నుంచి ఉదయం 6 గంటల నుండి 12.30 సాయంత్రం వరకు మరియు తిరిగి 3.30 సాయంత్రం నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచబడుతుంది.1 కి.మీ దూరంలో ఉన్న శ్రీకాకుళంలో మధ్యస్థ మరియు లగ్జరీ హెూటళ్లతోపాటు ఆలయం మరియు తిరుమల తిరుపతి దేవస్థానం అతిథిగృహంలో నామమాత్రపు ధరకు అద్దెకు పరిమిత గదులు అందుబాటులో ఉన్నాయి.15 కి.మీ దూరంలో ఉన్న శ్రీకాకుళం సమీప రైల్వే స్టేషన్. శ్రీకాకుళంనుండి ఆర్టీసీ బస్సులు తరచుగా అందుబాటులో ఉ%శీ%టాయి. సమీప విమానాశ్రయం విశాఖపట్నంలో ఉంది.భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది.కానీ చరిత్రలో మరుపురాని సన్నివేశాలు,అపూర్వమైన గొప్ప సూర్య దేవాలయం ఒడ్డెరాజుల అద్భుత సృష్టిగా చెప్పవచ్చు.చరిత్రకారులు వడ్డేర్ల పరిపాలన చరిత్రను కాలగర్భంలో తూడ్చి పెట్టారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు.ఇప్పుడిప్పుడే అసలైన చరిత్ర పునాది తవ్వకాలలో%శీ%చి బయటపడుతున్నవి.ఎంతో గణనీయమైన చరిత్ర కలిగిన వడ్డేర్ల శిల్పకళా నైపుణ్యం కడు రమణీయంగా కన్నులకు ఇంపుగా పర్యాటకులకు ఆనందాన్ని కలిగిస్తున్నది.మేధావి వర్గమంతా ఒక్కసారి ఒడ్డెరాజుల చరిత్రను వెలుగులోకి తీసుకురావడం వల్ల తెలుగువారి గొప్పతనం ప్రపంచ స్థాయిలో వెలుగులు జిమ్ముతుంది.ఆ దిశగా పయనిస్తారని ఆశిస్తున్నాం.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
బుధవారం
అక్టోబర్ 07, 2026

# ప్రజల అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి

## - రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలి

## - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**అక్టోబర్ 7, మంచిర్యాల జిల్లా**

ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎస్.ఈ. బానోత్ రాజన్న, మండల తహసిల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రికి మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సదుపాయాల విస్తరణ, రహదారుల అభివృద్ధి, పేదలకు సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందని తెలిపారు. గ్రామంలో 33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ఎంతో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమమని, సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి కేటాయింపు విషయంలో కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కొందరు గ్రామస్తులు భూమి విషయమై తమను కలిసి విజ్ఞప్తి చేశారని, గ్రామ ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరి సహకారంతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ క్రమంలో సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించడంతో పాటు ఉచిత విద్యుత్ పథకాల ద్వారా పేదలపై ఆర్థిక భారం తగ్గిస్తున్నామని తెలిపారు.  ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,. గ్రామంలో 32 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరైన ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడంలో భాగంగా గ్రామానికి 38 పెన్షన్లు మంజూరయ్యాయని, అర్హులైన 38 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా వారు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదిగి మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలలో 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు కానుందని, సిబిఎస్ఈ/రెసిడెన్షియల్ విద్యా సదుపాయాలతో సుమారు 2 వేల 500 మంది విద్యార్థులకు వసతితో కూడిన విద్యా సంస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, ఈ అవకాశాలను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సదుపాయం అందించడం జరుగుతుందని, చికిత్స ఖర్చులు పెరిగిన సందర్భాలలో పేదలపై భారం పడకుండా ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు చిన్నచిన్న వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లవలసిన పరిస్థితి లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామాలలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం



ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఎం.ఎల్.ఎ. కాలనీ నుండి ఆర్కె-5 వరకు సుమారు 4.7 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 4.85 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే రోజులలో గ్రామంలోని అన్ని ప్రాంతాలలో అవసరమైన రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో రాత్రివేళ ప్రజలకు మెరుగైన వెలుతురు, భద్రత కల్పించేందుకు హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా హైమాస్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యువతకు స్థానికంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. డ్రైవింగ్ తదితర నైపుణ్యాలు కలిగిన యువత కొంతకాలం అనుభవం సంపాదించడంతో పాటు విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, జర్మన్ భాషలో శిక్షణ అందించి, జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే సుమారు 70 మంది యువతకు జర్మన్ భాషలో శిక్షణ కొనసాగుతోందని, పలువురు 4 నెలలుగా శిక్షణ పొందుతున్నారని, మరో 3, 4 నెలలలో శిక్షణ పూర్తి చేసిన వారికి జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.నస్పూర్ మండల కేంద్రంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వెంకటాపూర్ గ్రామస్థుల మృతికి సంతాపంగా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు సంబంధించి సుమారు 15 కోట్ల రూపాయల యు.ఐ.డి.ఎఫ్. నిధులతో 14వ వార్డులో అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ రాయలింగు తో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 40 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు అమృత్ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు అందించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు సి.సి. మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, త్రాగునీరు, డ్రైనేజీ సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం గ్రామ జంక్షన్‌లో వాహనాల వేగ నియంత్రణకు జిగ్‌జాగ్ విధానంలో డ్రమ్ముల ఏర్పాటు..

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా ) అక్టోబర్ 7**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం గ్రామ జంక్షన్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిగ్‌జాగ్ విధానంలో డ్రమ్ములను ఏర్పాటు చేయడం జరిగింది. పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చిలకలూరిపేట రూరల్ ఇన్‌స్పెక్టర్ బి. సుబ్బా నాయుడు మరియు ఎడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ సమన్వయంతో తిమ్మాపురం జంక్షన్ వద్ద రహదారిపై డ్రమ్ములను జిగ్‌జాగ్ ఆకారంలో ఏర్పాటు చేశారు.ఈ ఏర్పాటుతో జంక్షన్ వద్దకు వచ్చే వాహనాలు సహజంగానే వేగాన్ని తగ్గించుకుని ప్రయాణించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా జాతీయ రహదారికిఅనుసంధానంగా ఉన్న ఈ ప్రాంతంలో వాహనాల అధిక వేగాన్ని నియంత్రించడం, జంక్షన్ వద్ద రహదారి దాటే వాహనదారులు మరియు పాదచారుల భద్రతను పెంచడం, ప్రమాదాలఅవకాశాలను తగ్గించడం ఈ చర్య యొక్క ప్రధాన ఉద్దేశ్యం.వాహనదారులు జంక్షన్ వద్ద వేగాన్ని తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.రహదారి భద్రతకు సంబంధించి అవసరమైన మరిన్ని చర్యలు కూడా పరిస్థితిని బట్టి చేప



# జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో చిలకలూరిపేట విద్యార్థుల సత్తా

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 7**

చిలకలూరిపేట:రాజమండ్రిలో ఈ నెల 4న జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పల్నాడు జిల్లా పేట 'న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ' విద్యార్థులు పతకాల పంట పండించారు. మాస్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో కటా, స్పారింగ్ విభాగాల్లో పాల్గొని పలువురు విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాలు సాధించారు. విజేతలను అభినందించేందుకు స్థానిక సి.ఆర్ క్లబ్‌లో ప్రత్యేక సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ లావు సతీష్ మాట్లాడుతూ.. ఆత్మరక్షణ, మానసిక ధృడత్వం కోసం ఆడపిల్లలకు చిన్ననాటి నుంచే మార్షల్ ఆర్ట్స్ నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అకాడమీ మాస్టర్ విక్రమ్ మాట్లాడుతూ.. విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం ఆనందంగా ఉందన్నారు. తరగతుల నిర్వహణకు సహకరిస్తున్న క్లబ్ సెక్రటరీ పావులూరి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో చిలకలూరిపేటలోనే 'డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ 9వ జాతీయస్థాయి టోర్నమెంట్' నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.సి.ఆర్ క్లబ్ ఆవరణలో ప్రతిరోజూ ఉదయం 6:00 నుండి 7:00 గంటల వరకు ఉచిత మార్షల్



# జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి.. పౌష్టికాహారమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష

## దేవునిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం





**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 07:**

జన్నారం: పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని దేవునిగూడ సర్పంచ్ రామటెంకి రాజేష్ అన్నారు. జన్నారం సెక్టార్ పరిధిలోని దేవునిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ.. పిల్లలు, తల్లిదండ్రులు జంక్‌ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ఆహార పదార్థాలను తరచుగా తీసుకోవడం వల్ల పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడటంతో పాటు అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందేలా ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పిల్లల ఆహారంలో పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చాలని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.వాణి, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, సునీత, అంగన్‌వాడీ టీచర్లు విజయ, నస్రీన్, సుమలత, స్వరూప, ఆయాలు, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలీసులకు ఫిర్యాదు - క్రిమినల్ కేసులు

## వెంటనే కార్డులు వెనక్కి ఇచ్చేయాలి

## జీతం పడగానే మొత్తం డబ్బు డ్రా చేస్తున్న వైనం

## పారిశుధ్య కార్మికులను వేధిస్తే కఠిన చర్యలు

## మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హెచ్చరిక

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 7**



చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు మున్సిపల్ శానిటరీ కార్మికులను దోచుకుంటున్న వడ్డీ వ్యాపారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని కొందరు వడ్డీ వ్యాపారులు, మున్సిపల్ కార్మికుల వద్ద నుండి ఏటీఎం కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకాలు మరియు పాన్ కార్డులను తమ వద్ద అట్టిపెట్టుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారని ఆయన తెలిపారు. కార్మికుల ఖాతాల్లో నెలవారీ జీతం పడిన వెంటనే, వడ్డీ వ్యాపారులు ఏటీఎం కార్డుల ద్వారా మొత్తం డబ్బును డ్రా చేసుకుంటున్నారని, దీనివల్ల కార్మికులు కనీసం ఇంటికి కావాల్సిన నిత్యావసర సరుకులు కూడా కొనుక్కోలేని దయనీయ పరిస్థితికి నెట్టబడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గమైన చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, కార్మికుల కార్డులు తీసుకున్న వారు వెంటనే వాటిని తిరిగి ఇచ్చేయాలని ఆయన హెచ్చరించారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 08, 2026

# విద్యుత్ సరఫరా నిలిపివేత

తేదీ: అక్టోబర్ 8, గురువారంసమయం: ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కారణం: విద్యుత్ లైన్ల మరమ్మతులు, ట్రీ కటింగ్ పనులుప్రభావిత ప్రాంతాలు: శాంతినగర్, పురుషోత్తపట్నం, సుగాలీ కాలనీ, ఆది ఆంధ్ర కాలనీ, భావనారుషి నగర్, మార్కండేయనగర్సూచన: ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. ఏఈఈ, టౌన్2, చిలకలూరిపేట విద్యుత్ శాఖ.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 14 మందికి జరిమానా

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 7**

చిలకలూరిపేట: పట్టణంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 14 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది. నిబంధనలను ఉల్లంఘించి పబ్లిక్ ప్లేసుల్లో మద్యం తాగుతున్న వీరిని చిలకలూరిపేట పట్టణ పోలీసులు పట్టుకొని స్థానిక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసును విచారించిన సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ మహబూబ్ సుభాని.. నిందితులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున మొత్తం 14 మందికి కలిపి రూ. 14,000 జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.




# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మన దునియా, అక్టోబర్ 07,మంచిర్యాల జిల్లా**

మందమర్రి మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డులలో బుధవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల లో యు ఐ డి ఎఫ్ నిధులతో మంజూరైన సి సి రోడ్లు డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. 14వ వార్డులో 35.10 లక్షలతో సి సి రోడ్లు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అలాగే 3వ వార్డులో 75.50 లక్షలు,20వ వార్డు రామన్ కాలనీలో 53.60 లక్షలు,2వ వార్డులో ఒక కోటి 3 లక్షల 70 వేలతో సి సి రోడ్లు, డ్రైనేజి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంతం లో ఇటీవల చేపట్టిన సుమారు 14 కోట్ల అభివృద్ధి పనులకు గాను శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా పలు వార్డులలో రోడ్డు సౌకర్యం, డ్రైనేజి లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమం అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# పేటలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల పటిష్ట చర్యలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా ) అక్టోబర్ 7**

పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సుబ్బనాయుడు, ఎస్ఐ జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మద్దిరాల గ్రామ పరిధిలోని నవోదయ పాఠశాల సమీపంలో మరియు లింగంగుంట్ల జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకై రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు, టైర్లను జిగ్‌జాగ్ పద్ధతిలో ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తూ.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు తదితర ఫోర్ వీలర్ వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని వారు కోరారు.



# ఫోన్‌పే పేమెంట్‌తో 25 వేల లంచం గుట్టురట్టు

## నాగర్‌కర్నూల్ జిల్లా అచంపేటలో ఏసీబీ కేసు నమోదు

**మన దునియా,అచంపేట:అక్టోబర్ 07**



అచంపేట: లంచం తీసుకునే పద్ధతి మారింది.. కానీ అవినీతి మాత్రం మారడం లేదు. తాజాగా ఫోన్‌పే ద్వారా లంచం తీసుకున్న వ్యవహారం ఏసీబీకి చిక్కింది.నాగర్‌కర్నూల్ జిల్లా అచంపేట సబ్ డివిజనల్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ కందాడ వెంకటయ్య రూ.25 వేల లంచం డిమాండ్ చేసి తీసుకున్నట్లు ఏసీబీ కేసు నమోదు చేసింది.ఫిర్యాదుదారుడి మెడికల్ లీవ్, సంబంధిత బిల్లులు, అలవెన్సుల ప్రాసెసింగ్ కోసం నిందితుడు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా ఆగస్టు 14న రూ.3 వేల నగదు, అనంతరం ఆగస్టు 18న మిగిలిన రూ.22 వేలును ఫోన్‌పే ద్వారా చెల్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఫోన్‌పే లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలించిన ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, నిందితుడు వెంకటయ్యను నాంపల్లిలోని స్పెషల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు న్యాయ రిమాండ్ విధించడంతో అతడిని రిమాండ్‌కు తరలించారు.ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారుడి భద్రత దృష్ట్యా ఆయనకు సంబంధించిన వివరాలను అధికారులు వెల్లడించలేదు. లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064 లేదా వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

# ప్రముఖ కమెడియన్ 'అగ్గిపెట్టి మచ్చ' కన్నుమూత.. అభిమానుల్లో విషాదం

**మన దునియా,తిరుపతి, అక్టోబర్ 07**



ప్రముఖ కమెడియన్, యూట్యూబర్ 'అగ్గిపెట్టి మచ్చ' అలియాస్ కిరణ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తిరుపతిలోని సిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.యూట్యూబ్ వేదికగా తనదైన కామెడీ శైలితో ప్రేక్షకులను అలరించిన కిరణ్ కుమార్.. 'అగ్గిపెట్టి మచ్చ' పేరుతో సోషల్ మీడియాలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన కామెడీ వీడియోలు, వినోదాత్మక కార్యక్రమాలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది.కిరణ్ కుమార్ మృతితో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానుల్లో విషాదం నెలకొంది. పలువురు యూట్యూబర్లు, కళాకారులు, అభిమానులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# గణపవరంలో వైభవంగా స్వాములకు అన్నదానం

## ఎస్ఐ అనిల్ కుమార్, జనసేన నేత మండలనేని చరణ్ తేజలకు ఘన సత్కారం

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా ) అక్టోబర్ 7**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో సుమారు 450 మంది మాలధారణ చేసిన స్వాములకు మహా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలూరిపేట రూరల్ ఎస్ఐ అనిల్ కుమార్, జనసేన పార్టీ యువ నాయకులు శ్రీ మండలనేని చరణ్ తేజ హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎస్ఐ అనిల్ కుమార్ స్వయంగా తన చేతుల మీదుగా స్వాములకు అన్నప్రసాద వితరణ చేసి భక్తిభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుడి నిర్వాహకులు ఎస్ఐ అనిల్ కుమార్ మరియు జనసేన యువ నేత మండలనేని చరణ్ తేజలను శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా గౌరవించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# ఆర్మీ ఆయుధాల చోరీ కేసు పాక్ ఐఎస్ఐ హనీట్రాప్‌లో నిందితుడు?

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 07**

ఆర్మీ ఆయుధాల చోరీ కేసు.. పాక్ ఐఎస్ఐ హనీట్రాప్‌లో నిందితుడు?తెలంగాణ : బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్ నుంచి ఆర్మీ ఆయుధాల దొంగతనం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్ట్ అయిన బీర్బల్ షా అనే నిందితుడు పాకిస్తాన్ నిఘా సంస్థల (ఐఎస్ఐ) హనీట్రాప్‌లో పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన బీర్బల్ షా, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ప్రొఫైల్ సృష్టించి, వైమానిక దళ కార్యకలాపాల గురించి గుర్తుతెలియని మహిళల ఖాతాల నుంచి సమాచారం సేకరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో మాజీ హవల్దార్ మల్లేష్‌తో పాటు పలువురిని అరెస్ట్ చేశారు.



# జాకారం సర్పంచ్‌పై సస్పెన్షన్ వేటు?

**మన దునియా,ములుగు జిల్లా: జాకారం:అక్టోబర్ 07**

ములుగు జిల్లా: జాకారం గ్రామ సర్పంచ్ దాసరి సమతపై సస్పెన్షన్ వేటు పడనున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ కార్మికుడు రామస్వామిని తన పొలంలో పనికి తీసుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో రామస్వామి పాము కాటుకు గురైనట్లు తెలుస్తోంది.సర్పంచ్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) విచారణ చేపట్టారు. అనంతరం విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పించినట్లు సమాచారం. పంచాయతీరాజ్ చట్టం నిబంధనల ప్రకారం సర్పంచ్‌పై ఆరు నెలల పాటు సస్పెన్షన్ విధించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 08, 2026

# కాంగ్రెస్ పాలనలో రైతులు కడగండ్లపాలు

## రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ ధర్నా'

**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.5,000 గౌరవ వేతనాన్ని తక్షణమే అమలు చేయాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు.అలాగే ప్రతి క్వింటాల్‌కు కనీసం రూ.300 కమిషన్ పెంచాలని, రేషన్ సరుకుల దిగుమతికి సంబంధించిన హమాలీ ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు.






-రేవంత్ రెడ్డి దగాకోరు పోకడలలో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరం

-వడ్లను ప్రభుత్వం కొనదు, కొనేవారికి బెదిరింపులు

-బయటి రాష్ట్రాల నుంచి వచ్చి వడ్లు కొంటున్న వారిపై స్థానిక రైస్ మిల్లర్ల దౌర్జన్యం

-వడ్లు కొనకుండా అడ్డుపడుతున్న వారి నుంచి రైతులను రక్షించాలి

-లేకుంటే కలెక్టరేట్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఇండ్లను ముట్టడిస్తాం

-ఆర్మూర్ గడ్డపై నుంచే మరో రైతు ఉద్యమం

-అన్నదాతలు కడుపు గోడుతున్నందుకు సీఎం రేవంత్ సిగ్గుపడాలి

-బీ ఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:ఆర్మూర్, అక్టోబరు 7:-**

కాంగ్రెస్ పాలనలో రైతులు కడగండ్లపాలఉంటున్నారని బీ ఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగాకోరు పోకడలలో అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరం గా మారిందని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వడ్లను ప్రభుత్వం కొనదు, కొనేవారిని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చి వడ్లు కొంటున్న వ్యాపారులను స్థానిక రైస్ మిల్లర్లు అధికార పార్టీ నేతల అండదండలతో దౌర్జన్యం చేయడం సిగ్గుచేటు అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల వ్యాపారులు ఆర్మూర్ నియోజకవర్గంలోని తల్వేద తదితర ప్రాంతాల్లో రైతుల పొలాల వద్దకే వచ్చి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటుదరలకే వడ్లు కొంటున్నారని ఆయన తెలిపారు. అయితే నిజామాబాద్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాత్రం మీరు ఇక్కడికి వచ్చి 3,500 రూపాయలకు వడ్లు ఎలా కొనుగోలు చేస్తారని, వడ్లు కొంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తున్నారని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. వడ్లు కొనకుండా అడ్డుపడుతున్న వారి నుంచి రైతులను రక్షించాలని ఆయన డిమాండ చేశారు లేకుంటే కలెక్టరేట్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఇండ్లను రైతులతో కలిసి ముట్టడిస్తానని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆర్మూర్ ఉద్యమాల గడ్డ అని, గతంలో ఎర్రజొన్నల , పసుపు , కరెంటు ఉద్యమాలు ఈ గడ్డపైనే పుట్టాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు రైతుల కష్టాలపై ఆర్మూర్ గడ్డ పై నుంచే మరో రైతు పోరాటాన్ని ప్రారంభిస్తామని జీవన్ రెడ్డి ప్రకటించారు. సిగ్గుమాలిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ అంటూ రైతులను పచ్చి మోసం చేసిందని ఆయన ఎద్దేవా చేశారు.రైతుద్రోహి ముఖ్యమంత్రి రేవంత్. రైతుల వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం. ఒడ్డెక్కి తెడ్డుచూపిన ఇందిరమ్మ రాజ్యం. అన్నింటా మోసం . వరంగల్ డిక్లరేషన్ అబద్దం. రాహుల్ ఓరుగల్లు ప్రకటన ఒక బూటకం. రైతు భరోసా ప్రచారం రూ.15 వేలు- అమలు చేస్తామంటు న్నది రూ.12 వేలు. సిగ్గు సిగ్గు.. ఇది సర్కారు కాదు. మోసగాళ్ల బెదిరింపుల మేళా. అబద్దానికి అంగీ లాగు వేస్తే అది కాంగ్రెస్. మోసానికి మేకప్ వేస్తే అది కాంగ్రెస్!' అని జీవన్ రెడ్డి ఫైరయ్యారు.రైతు రుణమాఫీ, ప్రతిపంటకు గ్యారెంటీ ధర, రైతుబంధు, రైతు బీమా ఇచ్చి వారిని బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు పట్టించుకోవటంలేదన్నారు.అసమర్థ కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, రైతుల నుంచి పంటలు కొనలేని దుస్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పాలన లో రైతులు



అప్పు ల్లో మునిగిపోతున్నారని, రుణమాఫీ మాటలకే పరిమితమయ్యింద న్నారు. ఇప్పటికే వేలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల కోసమే వచ్చామంటూ అన్నదాతను నమ్మించి ఓట్లు పొందిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులనే రోడ్డుమీదకు తెచ్చిందని మండిపడ్డారు.ఇదేనా.. మీ రైతు డిక్లరేషన్ అంటూ కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు. అసమర్థ కాంగ్రెస్ పార్టీకి అమలుచేయని హామీలు ఇవ్వటం సులువు అని చెప్పారు. రైతు భరోసా రాక, పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగక, 24గంటల కరెంటు రాక, అప్పుల పాలవుతూ కూడా అష్టకష్టాలు పడి పండించిన పంటలు కొనకపోతే రైతులు ఎవరికి చెప్పుకోవాలని ఆయన ప్రశ్నించారు.అన్నదాతలు కడుపు గొడుతున్నందుకు సీఎం రేవంత్ సిగ్గుపడాలని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు .

## 35 మందికి ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతి

**హైదరాబాద్ డెస్క్: మన దునియా ప్రతినిధి :**

డీస్పీ ప్రొమోషన్స్ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా పలువురు డీఎస్పీలుగా పదోన్నతి పొందారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 35 మంది సీనియర్ ఇన్‌స్పెక్టర్లకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కాగా.. వీరికి త్వరలోనే పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో మరో మారు రాష్ట్రంలో భారీగా డీఎస్పీల బదిలీలు జరుగనున్నట్లు తెలుస్తోంది.మ్యాప్‌లు చూడండి డీస్పీ ప్రొమోషన్స్ । పదోన్నతి పొందింది వీరే..ఎస్.వెంకటేశ్ (సీఐడీ), కె.రవీందర్ (ఈసీఆర్, మంచిర్యాల), సి.విజయరాజు (సీఐడీ), జె.వెంకటేశ్వర్లు (సీఐ చందుర్తి), బి.ప్రవీణ్ మెయిన్ ఇంటెలిజెన్స్, బి.శ్రీనివాస్ డీసీఆర్‌బీ, జగిత్యాల ఎం.వెంకట నర్సయ్యసీఐడీ జి.మహేందర్ రెడ్డి సీఐ, మహబూబాద్ టౌన్‌జి.సీతారెడ్డి ట్రాఫిక్ సీఐ, హన్మకొండ బి.బాలాజీ ఏసీబీ, నర్సింహారావు సీఐ తుంగతుర్తి ఎం.వెంకటరామయ్య సీసీఎస్, హైదరాబాద్, బి.వెంకటేశ్వర్లు సీఐడీ, కె.రామకృష్ణ ఎస్‌హెచ్‌వో, ట్రాఫిక్ పీఎస్, మలక్‌పేట్ ఏ.భాస్కర్ ఈవోడబ్ల్యూ పీఎస్, మల్కాజ్‌గిరి), కరుణాకర్ ఎస్‌బీ హైదరాబాద్, వెంకట్‌రెడ్డి మెయిన్ ఇంటలిజెన్స్, పి.రాజు ఈగల్ ఫోర్స్ ఎన్.వెంకటేశ్వర్లు సీసీఎస్, ఎల్‌బీనగర్ గోవర్ధనగిరి ఏసీబీ, ఎస్.వెంకటేశ్ ట్రాన్స్‌కో, గురునాయుడు మహేశ్వరం ఎస్‌వోటీ భూపతి గట్టుమల్లు సీఐ, వనస్థలిపురం హరినాథ్‌బాబు (సీసీఎస్ , ఆసిఫాబాద్, సీహెచ్.రాజిరెడ్డి ఎస్‌బీ సీఐ, ఖమ్మంఆర్.నరేందర్ వెయింటింగ్ మల్టీజోన్1 ఏ.రాజయ్య ఎస్ఐబీ బి.శ్రీనివాస్ రావు వీఆర్, వరంగల్ పెద్దన్న కుమార్ డీసీఆర్, భూపాలపల్లి, టి.స్వామి సీసీఆర్‌బీ, ఖమ్మంప్రవీణ్‌కుమార్ సీఐ, రామగుండం, కె.పురషోత్తం ఎస్‌బీ, రామగుండం సరల రాజు టాస్క్‌ఫోర్స్, వరంగల్, గడ్డం యాదయ్య సీఐ, తిమ్మాపూర్ ఎం.రాజేశ్ ఏసీబీ డీఎస్పీలుగా పదోన్నతి పొందిన వారిలో ఉన్నారు.




## లింగ పేట ధర్మవరం పట్టాలాండ్ ఇసుక క్వరీలను తక్షణమే నిలిపివేయాలి

**మన దునియా, వాజేడు ,అక్టోబర్7**

వాజేడు మండలంలోని ధర్మవరం లింగంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న పట్టా ల్యాండ్ ఇసుక క్వారీలను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణ బుధవారం రోజున వాజేడు మండలం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు ఈ క్వారీలు పట్టా భూముల్లో ఉన్నాయని చూపించి మండల సర్వేయర్ తహసిల్దార్ అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతులు వచ్చేలా చేశారని ఆయన ఆరోపించారు నిజానికి ఆ పట్టా భూములు గోదావరి ఒడ్డున ఉన్నాయని క్వారీలు గోదావరిలో నిర్వహించడం వల్ల భూగర్భ జల మట్టాలు గణనీయంగా తగ్గిపోతాయని ఇసుక క్వారీల ముసుగులో లక్షలాది రూపాయలు అక్రమాలకు పాల్పడుతున్నారని నిజానిజాలు తేలే వరకు ధర్మవరం లింగ పేట ఇసుక క్వారీ తవ్వకాలను నిలిపివేయాలని ఆయన కోరారు



## దుబ్బాక జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సస్పెన్షన్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**




ధర్పల్లి మండలం దుబ్బాక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతధర్పల్లి మండలం దుబ్బాక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం శశికళ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దుబ్బాక స్కూల్ ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ విధుల పట్ల నిర్లక్ష్యం..విధుల పట్ల అలసత్వం వహించడంతో పాటు, ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాల సామాగ్రిని విక్రయించినట్లు ఆరోపణలను రాగా.. ఈ ఉదంతంపై కలెక్టర్ ప్రాథమిక విచారణ జరిపించారు. ఈ సందర్భంగా పాఠశాల విధులకు హాజరుకాకుండానే హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్లు, సంబంధిత అధికారుల నుండి కానీ, పాఠశాల నిర్వహణ కమిటీ నుండి (రావీజ) ఎలాంటి అనుమతి లేకుండానే పాఠశాలలోని జనరేటర్, ఫర్నిచర్‌ను విక్రయించినట్లు విచారణలో తేలింది. ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను కూడా విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో హెచ్ఎం శశికళను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## విశాఖ కేంద్రంగా పాక్ గూఢచర్య వలయం..!

### ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్ - ఫైర్‌వాల్-2026తో భారీ కుట్ర బట్టబయలు..!




**మన దునియా,విశాఖపట్నం:అక్టోబర్ 07**

విశాఖ కేంద్రంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో సంబంధాలు కొనసాగిస్తూ.. నేవీ, రక్షణ సంస్థలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు అనుమానిస్తున్న గూఢచర్య నెట్‌వర్క్‌పై ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ కీలక ఆపరేషన్ చేపట్టింది. ఆపరేషన్ ఫైర్‌వాల్-2026లో భాగంగా మొత్తం 18 మంది అనుమానితులపై దర్యాప్తు చేపట్టగా.. వారిలో 13 మంది నేవీ సిబ్బంది ఉన్నట్లు ఏపీ పోలీసులు వెల్లడించారు.విశాఖలోని నేవీ, రక్షణ సంస్థలు, వ్యూహాత్మక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ ఛానళ్ల ద్వారా పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌కు చేరవేసినట్లు అనుమానిస్తున్నారు.ఈ వ్యవహారంలో ఇద్దరి పాత్రకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో వారిని అరెస్ట్ చేశారు. విశాఖ నేవల్ బేస్‌కు చెందిన నేవీ ఉద్యోగి ప్రదీప్ ముఖర్జీతో పాటు.. నేవీ అధికారులకు కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పనిచేసిన అన్నం సాయి వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు.విశాఖకు చెందిన సాయి వరప్రసాద్‌పై నేవీ, రక్షణ సంస్థలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్ ఆపరేటివ్‌కు చేరవేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ప్రతిఫలంగా డబ్బులు తీసుకున్నారా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది.మరో నిందితుడు ప్రదీప్ ముఖర్జీ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో కమ్యూనికేట్ చేయడంతో పాటు.. వాట్సాప్ ఖాతా యాక్టివేషన్ కోసం ఓటీపీ షేర్ చేసినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ ఆరోపించింది.ఈ ఆపరేషన్‌లో 12 కౌంటర్ ఇంటెలిజెన్స్ ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఏపీతో పాటు మరో పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు, విచారణలు నిర్వహించారు. అనుమానితుల నుంచి ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నారు.ఇక మిగిలిన 16 మంది అనుమానితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. వారి డిజిటల్ కమ్యూనికేషన్స్, ఆర్థిక లావాదేవీలు, విదేశీ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో సంబంధాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున.. జాతీయ భద్రతకు సంబంధించిన మరిన్ని వివరాలను అధికారులు ప్రస్తుతానికి వెల్లడించలేదు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 08, 2026

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా) అక్టోబర్ 7**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యం లో జిల్లాలో ఎం.పీ.టి.సీ., జెడ్.పీ.టి.సీ., మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల నిర్వహణకు సంబంధిత అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో ఎస్పీ జగదీశ్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు,జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. పురపాలక సంఘాల్లో వార్డు కౌన్సిలర్లు,చైర్మన్ ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.స్ట్రాంగ్ రూములు,కౌంటింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి ఎన్నికల సామగ్రి,బ్యాలెట్ పత్రాలు,బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం అవసరమైన ప్రాంతాల్లో పటిష్టమైన స్ట్రాంగ్ రూములను ముందుగానే గుర్తించాల న్నారు.కౌంటింగ్ నిర్వహణ కు విశాలమైన హాళ్లను ఎంపిక చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పిం చాలని సూచించారు. స్ట్రాంగ్ రూములకు డబుల్ లాక్ విధానం అమలు చేయడం తో పాటు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధి లో వార్డు మెంబర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణ కు సంబంధించి కూడా అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు.కౌంటింగ్‌కు ముందు బ్యాలెట్ పత్రాలను క్రమబద్ధంగా బండ్లింగ్ చేసే ప్రక్రియను చేపట్టాలని, వార్డు మెంబర్లు,చైర్మన్ తదితర ఎన్నికల కౌంటింగ్ కోసం అవసరమైన మేరకు వేర్వేరు హాల్ లను ఎంపిక చేయాలని సూచించారు. రవాణా, మెటీరియల్ పంపిణీపై కార్యాచరణ ఎన్నికల సామగ్రి రవాణాకు అవసరమైన వాహనా లను ముందుగానే గుర్తించి సమగ్ర రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్లు, సెక్టార్లు, జోన్ల విభజన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ ప్రక్రియలను పక డ్బందీ గానిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయా లన్నారు.అవసరమైన సంఖ్య లో బ్యాలెట్ బాక్సులను ముందుగానే సమకూర్చు కోవాలని సూచించారు.పంచాయతీ ల్లో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సంబంధిత ట్రెజరీ ల్లో భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రిని పోలీస్ ఎస్కార్ట్,బందోబస్తు నడుమ సురక్షితంగా తరలించాలని ఆదేశించారు.పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకుని తగిన సంఖ్య లో పోలింగ్ సిబ్బందిని నియమించాలని కలెక్టర్ తెలిపారు.కౌంటింగ్ సిబ్బంది ని కూడా ముందుగానే ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్య క్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికల విధుల పై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ప్రతి అంశంపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని,ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ సమ న్వయంతోవ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎస్ఈసీ–ఈఎంఎస్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, వెబ్ కాస్టింగ్ కి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంసీసీ టీమ్స్, ఎఫ్ఎస్టిటీమ్స్, ఎస్ఎస్టి టీమ్స్, ఆర్వోలు, జోనల్, రూట్ అధికారులను ముందుగానే గుర్తించి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. వీరందరికీ ముందుగానే వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నియామకానికి ఎన్నికల ఏర్పాట్లలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్పీ జగదీశ్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా పని చేయాలి అన్నారు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంజన, జడ్పీ సీఈఓ , డిపిఓ ,ఆర్డీఓలు,డీఎస్పీ లు డిఎల్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# వన్నెల్ బి గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా 'పోషణ మాసం' వేడుకలు

### గ్రామ సర్పంచ్ బక్కూరి వినోద ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు

### గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి: అంగన్‌వాడీ టీచర్లు శారదా, రాణి. విజయ

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామపంచాయతీ ఆవరణ లోని 'పోషణ మాసం' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వినోద, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా సీమంతాలు, పిల్లలకు అన్నప్రసన నిర్వహించారు. . ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల టీచర్ సోనీ మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్ శారదా, రాణి మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల మరియు వారు తీసుకోవాల్సిన పోషకాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను, పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషక పదార్థాలు అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వీటిని సక్రమంగా వినియోగించుకుని గర్భవతులు, బాలింతలు, అంగన్వాడి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పోషకపార్థాలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్ , పెద్ద సంఖ్యలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తాళ్లపూడిలో బిగ్ టైగర్ పులి పాదముద్రల గుర్తింపు

**మన దునియా,తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల:అక్టోబర్ 07**

తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల పరిధిలోని తాళ్లపూడి, గోపాలపురం, పోలవరం మండలాల్లో పెద్దపులి సంచరించరిస్తోందనే సమాచారంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. గతంలో దానికి అమర్చిన జీపీఎస్ ట్రాకర్ ఆధారంగా పులి ఎటువైపునకు వెళ్తుందో తెలుసుకున్న అటవీశాఖ అధికారులు స్థానిక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. సీతానగరం నుంచి గోదావరి నదిని దాటుకుంటూ ఏలూరు జిల్లా పోలవరం మండలం గూటాల మీదుగా తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం గోపవరం మీదుగా వెళ్లి అక్కడి నుంచి తిరిగి తాళ్లపూడి మండలం బయ్యవరం, తుపాకులగూడెం, రాగోలపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రయాణించినట్లు పాదముద్రల ఆధారంగా గుర్తించారు. జీపీఎస్ ట్రాకర్ ఆధారంగా ప్రతి మూడు, అయిదు గంటలకోసారి పెద్దపులి కదలికల ఆధారంగా ఎక్కడుందో తెలుస్తోందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. తాళ్లపూడి మండలంలోని బయ్యవరం, రాగోలపల్లి తుపాకులగూడెం నుంచి ఒక రైతుకు చెందిన ఆయిల్‌పామ్ తోట నుంచి పాత్రునిచెరువు ఆయకట్టు పరిధి మీదుగా ఎలుగుకొండ ఎక్కినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. పెద్దపులిని పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి జల్లెడ పడుతున్నారు. తెల్లవారు జామునే పంటపొలాలకు రైతులు, కూలీలు వెళ్లవొద్దని అటవీశాఖ, 'రెవెన్యూ, పంచాయతీ, పోలీసుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు. ఈ పరిసరాల ప్రాంతాల పరిధిలో కొండ ప్రాంతాలు ఉండటంతో పులి సంచరించే అవకాశం ఉందని, చీకటి పడిన తర్వాత ఎవరూ బయటకు రావొద్దని అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. పెద్దపులి కదలికను తెలుసుకునేందుకు 15 కెమెరాలను అమర్చామని, ఒక బోను సిద్ధం చేశామని డిప్యూటీ రేంజ్ అధికారి ఎ. సూరిబాబు తెలిపారు.





# పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి: సీపీ సాయిచైతన్య

**నిజామాబాద్ జిల్లా: మనదునియా ప్రతినిధి**

, నిజామాబాద్ జిల్లా : పోలీస్ హెల్త్ పోలీసులు విధినిర్వహణతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ పెట్టాలని సీపీ సాయిచైతన్య సూచించారు. నగరంలోని బ్రిడ్జిగ్యాప్ హాస్పిటల్, ఇందూర్ క్యాన్సర్ హాస్పిటల్, మేఘన డెంటల్ హాస్పిటల్, లెజిట్ డయాగ్నొస్టిక్స్ వారి సౌజన్యంతో పోలీస్ శాఖ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు.పోలీస్ హెల్త్ స్క్రీనింగ్ బాధ్యతాయుతమైన సేవ. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం అప్రమత్తంగా ఉండే అత్యంత బాధ్యతాయుతమైన సేవ అన్నారు. విధి నిర్వహణలో పోలీసులు అనేక రకాల శారీరక, మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారన్నారు. అసమయ భోజనం, నిద్రలేమి, నిరంతర విధులు, ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ ఆరోగ్యాన్ని కూడా విధి నిర్వహణలో భాగంగానే భావించి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.పోలీస్ హెల్త్ స్క్రీనింగ్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే..క్యాన్సర్ అనేది ముందస్తుగా గుర్తిస్తే సమర్థవంతంగా చికిత్స చేయగలిగే వ్యాధి అని సీపీ అన్నారు. అవగాహన లోపం, నిర్లక్ష్యం వల్ల చాలామంది ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తుంటారన్నారు. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా చికిత్స విజయవంతం కావడమే కాకుండా ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని చెప్పారు. అందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రతిఒక్కరికీ ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్ యాదవ్, పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ సరళ, ఇందుర్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ అమర్ దీపిక, అనాలజిస్ట్ అరవింద్, కార్తీక్, ఆర్ఎంవో రవీంద్రనాథ్ సూరి, మేఘన డెంటల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆదిత్య తేజ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (అడ్మిన్) ధరణి కుమార్, వెల్ఫేర్ సతీష్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.







# జర్నలిస్టు రేఖను 7 గంటలుగా విచారణ పేరుతో నిర్బంధం?

### ఆరు నెలల పసిబిడ్డకు తల్లి పాలు పట్టనీయలేదని ఆరోపణ

### అర్ధరాత్రి ఇంటికి వెళ్లిన సీసీఎస్ పోలీసులు

**హైదరాబాద్ అక్టోబర్ 07 డెస్క్ మన దునియా:**

తెలంగాణలో జర్నలిస్టులపై ప్రభుత్వం, పోలీసుల వేధింపులు పెరుగుతున్నాయంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మహిళా జర్నలిస్టు రేఖను విచారణ పేరుతో సీసీఎస్ పోలీసులు గంటల తరబడి నిర్బంధించారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. మన్నె క్రిశాంక్‌కు సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ లో తన పేరు ఉందంటూ సీసీఎస్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో జర్నలిస్టు రేఖ ఇంటికి వెళ్లినట్లు సమాచారం. మహిళా పోలీసులు లేకుండానే అర్ధరాత్రి సమయంలో ఇంటికి వెళ్లి ఆమెను విచారణకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి. అనంతరం సీ సీ ఎస్ పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరుతో రేఖ ను సుమారు ఏడు గంటలుగా ఉంచినట్లు కుటుంబ సభ్యులు, సహచరులు ఆరోపిస్తున్నారు. ఆమెకు ఆరు నెలల పసిబిడ్డ ఉండగా, తల్లి పాలు పట్టేందుకు కూడా పోలీసులు అనుమతించలేదని వారు పేర్కొంటున్నారు. ఆరు నెలల పసిబిడ్డతో పాటు మూడేళ్ల కొడుకును వెంట తీసుకుని వచ్చిన రేఖ కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లోనే గంటల తరబడి పడిగాపులు కాస్తున్న పరిస్థితి నెలకొందని సమాచారం. చిన్నారుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అయినా పోలీసులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి.మహిళా జర్నలిస్టును అర్ధరాత్రి సమయంలో మహిళా పోలీసుల సమక్షం లేకుండా విచారణకు తీసుకెళ్లడం, చిన్నారికి తల్లి పాలు పట్టేందుకు అనుమతించకపోవడం వంటి ఆరోపణలపై పోలీసు ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విచారణ పేరుతో జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా చట్టపరమైన నిబంధనలను పాటించాలని కోరుతున్నారు



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 08, 2026

# రెడ్ క్రాస్ కార్య వర్గ సభ్యుని సన్మానించిన బార్ అసోసియేషన్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన న్యాయవాది మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ ను నిజామాబాద్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ససంస్థ ను అభివృద్ధి చేయాలని జిల్లా వ్యాప్తంగా ప్రజలకు రక్తదాన సేవలు సామాజిక సేవా కార్యక్రమాలు మరింత చేరువా అయ్యేవిధంగా కృషి చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుల నీలకంఠ రావు తోపాటు ప్రభుత్వ న్యాయవాది అందాల సుదర్శన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ అదనపు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమ లింగా గౌడ్ ,న్యాయవాదులు కేశవ్ రావు, పడిగేల వెంకటేశ్వర్, ఆల్గోట్ వరవీందర్ ,మెట్టు నరేష్ , పులి జైపాల్,నారాయణ దాస్,వసంతరావు,రోహన్,జయప్రకాష్ లోహియా తదితరులు పాల్గొన్నారు




# పేట నియోజకవర్గంలో నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట నియోజకవర్గంలో గురువారం (అక్టోబర్ 8న) మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 10:30 గంటలకు ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా పట్టణంలోని ఎన్ఆర్టీ సెంటర్ నుండి రిజిస్టర్ కార్యాలయం వరకు 'సేవా జ్యోతి యాత్ర' బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం పట్టణంలోని 6, 7, 8 వార్డుల్లో సుమారు 2 కోట్లకు పైగా నిధులతో అర్బన్ హెల్త్ సెంటర్ భవనం, పలు సీసీ రోడ్లు, డ్రైన్లు, మంచినీటి పైప్‌లైన్ నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే సాయంత్రం 5 గంటలకు యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో 'పల్లె పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అక్కడ 30 లక్షల నిధులతో సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడంతో పాటు సంఘం డైరీ పాల ఉత్పత్తిదారులకు బోనస్ చెక్కులు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని స్థానిక టీడీపీ నేతలు పఠాన్ సమద్ ఖాన్, కామినేని సాయిబాబా ఒక ప్రకటనలో కోరారు.



# రోడ్డు ప్రమాదాల, మరణాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక

- రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా
డిజిపి సి. వి. ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్
- తెలంగాణలో అధిక ప్రమాదాలున్న 7 జిల్లాలపై ప్రత్యేక దృష్టి
- రోడ్డు ప్రమాదాలపై 'జీరో ఫాటాలిటీ' లక్ష్యం
- ప్రమాదాల నివారణకు '4ఈ' అస్త్రం
- వ-ణూా=లో ప్రమాదాల సమగ్ర నమోదు

**మన దునియా,హైదరాబాద్, అక్టోబర్ 07**

రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అధిక ప్రమాదాలు చోటుచేసుకుంటున్న 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగా తెలంగాణలో ఏడు జిల్లాలను ఎంపిక చేశారు. ఆయా జిల్లాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి, మరణాలను తగ్గించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై డీజీపీ సీవీ ఆనంద్ , రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి సంయుక్తంగా బుధవారం డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో సేఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఎంపిక చేసిన ఏడు జిల్లాల కలెక్టర్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు, సంబంధిత యూనిట్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

**ప్రమాద స్థలాలపై సమగ్ర విశ్లేషణ**

ప్రతి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మరణాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలు, ఏ సమయంలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్న అంశాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని మార్గదర్శక్ పోర్టల్, డ్యాష్‌బోర్డులో నమోదు చేయాలని డీజీపీ సూచించారు. అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించడం ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

**దేశంలో ఏటా 1.75 లక్షల మంది మృతి**

దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఏటా సుమారు 1.75 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో ఏటా సుమారు 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల మరణాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో ఉందన్నారు.ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనికి సంబంధించి త్వరలో జీవో వెలువడుతుందని వెల్లడించారు.

**తెలంగాణలో ఏడు జిల్లాల్లో 48 కీలక రోడ్డు ప్రమాద కారిడార్లు**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించే లక్ష్యంతో తెలంగాణలోని ఏడు జిల్లాల్లో ప్రత్యేక జిల్లా రోడ్డు భద్రతా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. సేఫ్‌లైఫ్ ఫౌండేషన్ రూపొందించిన ఈ ప్రణాళికల్లో 2024, 2025 వణూా= గణాంకాల ఆధారంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించారు. మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో 48 కీలక ప్రమాద కారిడార్లు, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మరణాలు నమోదైన 230 ప్రాధాన్య-1 ప్రాంతాలు, 220 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 183 కీలక పాదచారుల ప్రమాద ప్రాంతాలను గుర్తించారు. ఇందులో సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 14 కీలక కారిడార్లు, రంగారెడ్డిలో 98 ప్రాధాన్య ప్రమాద ప్రాంతాలు, 99 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 66 పాదచారుల ప్రమాద ప్రాంతాలు ఉన్నట్లు కార్యాచరణ ప్రణాళిక వెల్లడించింది. ఈ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలు, సమయాలు, రహదారి నిర్మాణం, ఇంజినీరింగ్ లోపాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.



**'4ఈ' విధానంతో ప్రమాదాల కట్టడి**

రోడ్డు ప్రమాదాల నివారణలో '4ఈ' విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు. ఇందులో ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎమర్జెన్సీ సపోర్ట్ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ప్రమాదాలకు కారణమయ్యే రహదారి లోపాలను గుర్తించి సరిదిద్దాలని సూచించారు.

**'ఈ-డార్' (వ-ణూా=)లో ప్రమాదాల నమోదు**

రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ ఎలక్ట్రానిక్ డిజిటల్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈ-డార్) నమోదు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. మార్గదర్శక్ పోర్టల్‌లో ప్రమాదాలు, గాయపడిన వారి వివరాలు తదితర సమాచారాన్ని నమోదు చేయాలని వివరించారు. ప్రమాదాలు జరిగిన ప్రాంతాల జియో ట్యాగ్ ఫొటోలను కూడా మార్గదర్శక్ పోర్టల్ డ్యాష్‌బోర్డులో నమోదు చేసే అవకాశం ఉందని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ విధానాలను ఈ సందర్భంగా వివరించారు.

**నవంబరు 3న చెన్నైలో ప్రజెంటేషన్**

నవంబరు 3న చెన్నైలో జరగనున్న సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు, రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు మరణాలు ఎక్కువగా ఉన్న ఏడు జిల్లాల్లో ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన చర్యలు, భవిష్యత్ ప్రణాళికలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ ఆదేశించారు.సుప్రీంకోర్టు నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ.. ప్రమాదాల సంఖ్య, ముఖ్యంగా మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిజిపి సూచించారు...

# సమాచార చట్టంపై అవగాహన సదస్సు

## సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా ఇన్చార్జ్ సర్వేశ్వరరావు

**మన దునియా, వాజేడు , అక్టోబర్ 7**



ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీలో నిర్వహించిన సమాచార చట్టం హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 5 నుండి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా పురస్కరించుకొని ఈరోజు వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి సమాచార హక్కు వికాస సమితి ములుగు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సర్వేశ్రావు మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత జవాబుదారు తనం పెంచేందుకు సమాచార హక్కు చట్టం 2005 ఎంతో దోహద పడుతుంది సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి పౌరుడు ప్రభుత్వ పథకాలు నిధుల వినియోగం మరియు పాలన సంబంధించిన వివరాలను తెలుసుకునే పూర్తి హక్కు కలిగి ఉన్నారు అని పేర్కొన్నారు అలాగే చట్టంలో సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తమ వద్ద ఉన్న వివరాలను స్వచ్ఛందంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులకు మరియు ప్రజలకు ఈ చట్టం పట్ల పూర్తి అవగాహన ఉండాలని ఆయన సూచించారు గ్రామస్తులు ఈ చట్టాన్ని సరైన రీతిలో వినియోగించుకొని తమ హక్కులను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మహేష్ సరిత గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# వీడీసీ రుగ్మతను దూరం చేయకపోతే భవిష్యత్తులో ఈ జాడ్యం మరింత ప్రమాదకరం

## రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

దశాబ్దాల కాలంగా పాతుకుపోయిన విలేజ్ డెవలప్ మెంట్ అరాచకాల రుగ్మతను దూరం చేయకపోతే భవిష్యత్తులో ఈ జాడ్యం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలోని ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ లో వీడీసీ 30 గౌడ కుటుంబాలను, 10 ఎస్సీ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన విషయంపై వచ్చిన ఫిర్యాదులను తెలుసుకుని పరిష్కరించడానికి రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ బుధవారం తాళ్ళరాంపూర్ లో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. జిల్లాలో సామాజిక బహిష్కరణ సంఘటనలపై బాధితులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర బీ.సీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ నేతృత్వంలో సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం బుధవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బాధితులతో భేటీ 3 అయ్యింది. ఆయా గ్రామాలకు చెందిన సుమారు 90 మంది బాధితులు కమిషన్ ప్రతినిధులను కలిసి తమ ఆవేదనను వ్యక్తపరుస్తూ లిఖితపూర్వకంగా అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో అరాచకాలకు పాల్పడుతూఅనాగరికంగా వ్యవహరించే గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను ఎంతమాత్రం ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా ఇంకనూ పలు గ్రామాలలో సామాజిక బహిష్కరణలు, జరిమానాల పేరుతో సామాన్య ప్రజానీకాన్ని వేధింపులకు గురి చేయడం శోచనీయమన్నారు. ఈ జాడ్యాన్ని రూపుమాపేందుకు చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని దిశానిర్దేశం చేశారు. అనంతరం కమిషన్ చైర్మన్, సభ్యులు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ బహిష్కరణ ఉదంతాలు చోటుచేసుకున్న ప్రాంతాల అధికారులతో క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న పరిస్థితుల గురించి, వీ.డీ.సీలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అతిక్రమిస్తూ అరాచకాలకు పాల్పడే కమిటీలపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ జి.నిరంజన్ సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం కమిటీలను ఏర్పాటు చేసుకోవడాన్ని తాము తప్పు పట్టడం లేదని, అయితే వీ.డీ.సీల ముసుగులో అమాయక ప్రజలను బహిష్కరణలు, జరిమానాలు విధించడాన్ని ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు.

**... బాధితుల బాధలు కన్నీళ్ళు తెప్పించాయి**

తమను కలిసి ఆవేదన వెలిబుచ్చిన బాధితుల బాధలు కన్నీళ్లు తెప్పించాయని రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ వైఖరిలో మార్పు తెచ్చేందుకు అధికారులు సమిష్టిగా, అంకితభావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీ.డీ.సీలు చట్ట పరిధిలో పని చేసేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షణ చేయాలని, దీనికోసం అదనపు కలెక్టర్, పోలీసు,రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా ఓ కమిటీని ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగానికి ప్రతిపాదించారు. వీ.డీ.సీల అనైతిక చర్యలతో ఇబ్బందులకు గురి అయ్యే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. అవసరమైతే వారికి జిల్లా యంత్రాంగం ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఏర్పాట్లు చేయాలని, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు కళా బృందాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.వీ.డీ.సీలు చట్టానికి లోబడి పని చేసేలా, పౌరుల హక్కులు పూర్తి స్థాయిలో పరిరక్షించబడేలా, గ్రామగ్రామాన ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, నిజామాబాద్, ఆర్మూర్ ఏ.సీ.పీలు ప్రకాశ్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, బీ.సీ కమిషన్ అధికారులు సునీత, ఇర్ఫాన్, సతీష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయికుమార్, పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com